# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

ఆదివారం । 24 । మార్చి । 2024    పేజీలు: 9


## తెలంగాణ రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

మునగాల మార్చి 23 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు సుంకెట అన్వేష్ రెడ్డిని గాంధీ భవన్ లో ఘనంగా సన్మానించి న కిసాన్ కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు అశోక్. ఈకార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొండపాటి ఆది రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధు సూధన్ రెడ్డి లు పాల్గొన్నారు.





# పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

పెన్ పహాడ్ మండలం మార్చి 23(ప్రజా జ్యోతి): పెన్ పహాడ్ మండల కేంద్రంలో పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని సూర్య పేట జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పరిక్షా కేంద్రానికి ఒక స్పెషల్ ఆఫీసర్ ఉన్నారు.పరీక్షలు జాగ్రత్తగా నిర్వహించాలి, పరీక్ష కేంద్రాలకు సెల్ ఫోన్ అనుమతి లేదు, ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి పంపించాలి అని ఆయన అధికారులను ఆదేశించారు. పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్. శనివారం సూర్యాపేట జిల్లాలోని 67 పరీక్షా కేంద్రాలకు 67 మందిని స్పెషల్ ఆఫీసర్ నియమించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జరగబోయే మూడు పరీక్షలు స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో సజావుగా జరిగేందుకు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.అక్కడ విద్యార్థులకు ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. సెల్ ఫోన్ అనుమతించవద్దని అందరి విద్యార్థులను తనిఖీ చేసి తదుపరి పరీక్షా కేంద్రాలకు అనుమతించాలని కలెక్టర్ చీఫ్ సూపర్నెంట్ డిఎస్ వెంకటయ్య కు తెలిపారు. పాఠశాలలోని అన్ని పదవ తరగతి కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. అక్కడ ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు. అనంతరం లోక్ సభ ఎన్నికలలో భాగంగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ స్టేషన్ నెంబర్ 145, 146,147 పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పన త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్ అన్ని ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. భద్రతాపరంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట చీఫ్ సూపరిండెంట్ డిఎస్ వెంకటయ్య ,డివో డి వెంకన్న, తాసిల్దార్ మహేందర్ రెడ్డి. ఎంపీడీవో జె వెంకటేశ్వర్ రావు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు?

**త్వరలో పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం... మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కలిసిన చందు నాగేశ్వరరావు...**



కోదాడ టౌన్ మార్చి 23 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావు త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధమైనట్లు సమాచారం. భారీగా తన అనుచర వర్గంతో పార్టీలో చేరేందుకు సన్నహాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాదులోని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని శనివారం నేరుగా కలిసి మంత్రిగా బాధ్యతలు చేపట్టినందుకు, కోదాడ అభివృద్ధిలో భాగంగా నిధులు కేటాయిస్తున్నందుకు పుష్పగుచ్చం అందజేసి శు భాకాంక్షలు అందజేశారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో చందు నాగేశ్వరరావు బిఆర్ఎస్ పార్టీలో అంతా చురుకుగా కనిపించలేదు. ఎన్నికల ప్రచారంలో కూడా ఆయన అక్కడక్కడ కనిపించారే కానీ పూర్తిస్థాయి లో ప్రచారం కొనసాగించలేదు. ఈ క్రమంలోనే అప్పుడే ఆయన పార్టీ మారుతారని విస్తృత ప్రచారం కొనసాగింది. కానీ సైలెంట్ గా ఉన్న ఆయన ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కాంగ్రెస్లో చేరేందుకు సుముఖంగా ఉన్నారు.

## నేషనల్ హైవేపై వాహనాల తనిఖీ



మునగాల మార్చి 23 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలోని నేషనల్ హైవే 65 పై పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. హైవేపై ఇరువైపులా వెళ్తున్న వాహనాలను ఆపి వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలు కోడ్ ఉన్నందున ప్రతి ఒక్కరూ 50 వేల రూపాయలకు పైబడి ఎవరు తమ వెంట తీసుకెళ్లొద్దని ఒకవేళ ఎవరైనా తీసుకెళ్లినట్లయితే పోలీసు వారు వాటిని సీజ్ చేస్తారని సరైన ఆధారాలు చూపిస్తేనే తిరిగి ఇస్తారని ఆయన అన్నారు. ఈ తనిఖీలు ఆయన వెంట మునగాల ఎస్సై అంజిరెడ్డి ఏ ఎస్ ఐ లు పోలీస్ సిబ్బంది సిఆర్పిఎఫ్ కేంద్ర బలగాలు పాల్గొన్నాయి.







## భువనగిరి నుంచి క్యామ మల్లేష్... నల్లగొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి..

ఉమ్మడి నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులను ప్రకటించిన కేసీఆర్

2

## భువనగిరి నుంచి క్యామ మల్లేష్...

## నల్లగొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి..

ఉమ్మడి నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులను ప్రకటించిన కేసీఆర్





సంస్థాన్ నారాయణపురం, మార్చి 23, (ప్రజాజ్యోతి) : పార్లమెంట్ ఎన్నికలు తరుముకొస్తున్న వేళ రాజకీయ పార్టీలు పోటీ చేసే తమ అభ్యర్థులను ప్రకటిస్తూ వస్తున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రెండు పార్లమెంటు స్థానాలకు బిఆర్ఎస్ అభ్యర్థులను కేసీఆర్ శనివారం ప్రకటించారు. భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన క్యామ మల్లేశం, నల్లగొండ పార్లమెంటు అభ్యర్థిగా కంచర్ల కృష్ణారెడ్డి లను ప్రకటించారు. ఇప్పటివరకు భువనగిరి నుంచి ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ను ఎంపిక చేసినట్లు ప్రచారం జరిగినా చివరి నిమిషంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన క్యామ మల్లేష్ ను ఎంపిక చేసి ప్రకటించారు. ఇప్పటివరకు బిజెపి పార్టీ భువనగిరి నుంచి అభ్యర్థిగా మాజీ పార్లమెంట్ సభ్యుడు బూర నర్సయ్య గౌడ్ ను, నల్లగొండ నుంచి మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డిల పేర్లను ప్రకటించింది. అధికార కాంగ్రెస్ పార్టీ నల్లగొండ నుంచి మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి కుమారుడు కుందూరు రఘువీర్ రెడ్డి ని ప్రకటించగా , భువనగిరి నుంచి ఇంకా అభ్యర్థిని ఖరారు చేయలేదు. అలాగే దేశవ్యాప్తంగా ఇండియా కూటమితో పని చేస్తున్న సిపిఎం పార్టీ తెలంగాణలో ఒంటరిగానే పోటీ చేస్తూ వస్తున్నది. సిపిఎం పార్టీ అభ్యర్థిగా భువనగిరి నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ను ప్రకటించింది. నల్లగొండ నుంచి ఇంకా అభ్యర్థిని ఖరారు చేయలేదు. సిపిఐ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్తో కలిసి పని చేస్తున్నందున పార్లమెంటు ఎన్నికల్లోను కలిసి పని చేస్తామని ప్రకటించారు. ఈనెల 25న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యాప్తంగా ఖాళీగా ఉన్న అభ్యర్థుల పేర్లను ప్రకటించనున్నట్లు తెలుస్తోంది.

# ప్రారంభమైన ఎర్రబెల్లి శ్రీలింగమంతుల జాతర

**మార్చి 26వరకు జాతర సంబరాలు**
**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో యాదవుల రెండోవ అతిపెద్ద జాతర**
**దురాజ్ పల్లి జాతర తర్వాత ఎర్రబెల్లి శ్రీలింగమంతులకు ప్రత్యేక గుర్తింపు**
**జాతరకు వేల సంఖ్యలో భక్తులు పాల్గొనే అవకాశం**
**జాతరకు వచ్చే భక్తులకు ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు**





నిడమనూరు,మార్చి23(ప్రజాజ్యోతి): ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రసిద్ధి గాంచిన ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల స్వామి జాతర యాదవులు నిర్వహించే జాతరలో పెద్దగట్టు (దురాజ్ పల్లి) తర్వాత నల్లగొండ జిల్లా నిడమనూరు మండలంలోని ఎర్రబెల్లి శ్రీలింగమంతుల స్వామి జాతర... ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండో జాతరగా నిలిచింది. రెండేళ్ళకోసారి జరిగే ఈ జాతరకు యాదవులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నామని ఆలయ చైర్మన్ మశిముక్కు మట్టయ్య తెలిపారు. ఈసందర్భంగా ఆలయ చైర్మన్ మశిముక్కు మట్టయ్య మాట్లాడుతు శనివారం మార్చి23న రాత్రి 8గంటలకు ఎర్రబెల్లి గ్రామయాదవులు మందగంపలతో జాతర మొదలవుతుంది. అదే విధంగా ఆదివారం మార్చి 24వతేది రాత్రి 10గంటలకు తల్లి గంప, తెల్లవారుజామున 2గంటలకు శ్రీ లింగమంతులస్వామి, మాణిక్యాలదేవి కళ్యాణం, మార్చి 25వతేది సోమవారం ఉదయం 8గంటలకు శ్రీ లింగమంతుల స్వామికి (నైవేధ్యం) బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తులు మొక్కులు తీర్చుకుంటారు. మధ్యాహ్నం 2గంటలకు, యలమంతమ్మ బోనాలు. 26వతేదీ మంగళవారం మూడుగంటలకు మాణిక్యాలదేవి గొర్రెల మంద ప్రవేశంతో జాతర ముగుస్తుందని ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల స్వామి ఆలయ చైర్మన్ మశిముక్కు మట్టయ్య తెలిపారు.

**ఐదుగురు అమ్మలకు ప్రత్యేకపూజలు...**

ఎర్రబెల్లిశ్రీ లింగమంతుల జాతర సందర్భంగా లింగమంతుడు, మాణిక్యాలదేవిల కళ్యాణం పాటు ఐదుగురు అమ్మలకు ప్రత్యేకంగా పూజలు నిర్వహిస్తారు. అదేవిధంగా గంగాభవాని, చాముండేశ్వరీ దేవి, ఆగుమంచమ్మ, యలమంచమ్మ, పాపమాక కోమరమ్మలకు ఇక్కడ ప్రత్యేక పూజలు జరుపుతారు మార్చి 23శనివారం రాత్రి 8గంటలకు ప్రారంభమై మార్చి 26 వరకు శ్రీలింగమంతుల స్వామి జాతర జరుగనున్నట్లు ఆలయ చైర్మన్ మశిముక్కు మట్టయ్య పేర్కొన్నారు.

అదేవిధంగా ఎర్రబెల్లి శ్రీలింగమంతుల జాతరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలతో పాటు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాల నలుమూల నుంచి భక్తులు వచ్చి ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు మొక్కులు తీర్చుకుంటారు.

**జాతరకు వచ్చే భక్తులకు ప్రత్యేక వసతులు...**

ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల స్వామి జాతరకు వచ్చే భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు గురికాకుండా. చూస్తున్నామని ఎర్రబెల్లి శ్రీలింగమంతుల స్వామి ఆలయ చైర్మన్ మశిముక్కు మట్టయ్య పేర్కొన్నారు. ఈసందర్భంగా జాతరకు వచ్చే భక్తులకు ప్రత్యేక వసతులు, త్రాగునీటి వసతుల కోసం ప్రత్యేకంగా మరి ట్యాంకర్ లు,మరుగుదొడ్లు, షెడ్లు ఏర్పాటు చేసినట్లు ఆలయ చైర్మన్ మశిముక్కు మట్టయ్య తెలియజేశారు.





# భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం

**పోలీసుల అదుపులో నిందితులు**

బీబీనగర్,మార్చ్ 23 (ప్రజాజ్యోతి): హైదరాబాద్ నుండి వరంగల్ వైపు పేలుడు పదార్థాలను అక్రమంగా తరలిస్తున్న ముఠా ను యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసులు అదుపులో తీసుకున్నారు. నిందితులను అదుపులో తీసుకున్న పోలీసులు. వారి నుండి భారీగా పేలుడు పదార్థాలు, లారీ స్వాధీనం చేసుకున్నట్లు భువనగిరి జోన్ డీసీపీ రాజేష్ చంద్ర మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్ చెందిన బయ్యపు హనుమంత్ రెడ్డి శ్రీ సాయి,హనుమంతు ఎంటర్ ప్రైజర్ నిర్వహిస్తూ, పేలుడు పదార్థాలు రవాణా చేస్తున్నట్లు తెలిపాడు. హనుమంతు తన డ్రైవర్ నర్సింహులు తో,ఎక్స్ ప్లోసివ్ వాహనంలో పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలు హైదరాబాద్,నుండి వరంగల్ వైపు తరలిస్తుండగా బీబీనగర్ మండలం గూడూరు టోల్ ప్లాజా వద్ద,వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా పట్టుబడినట్లు డీసీపీ రాజేష్ చంద్ర తెలిపారు. నిందితుల నుండి,6925 కిలోల పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు,ఎక్స్ ప్లోసివ్ వాహనం,డ్రైవర్ నర్సింహులు తో పాటు నిందితులు దేవేందర్ రెడ్డి,దత్తు రావు,లింగాల పరు శురాములు లను అరెస్ట్ చేసినట్లు,బయ్యపు హనుమంతు రెడ్డి పరారీలో ఉన్నట్లు,డీసీపీ తెలిపారు. నిందితులపై కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలిం చినట్లు డీసీపీ వెల్లడించారు. అక్రమ పేలుడు పదార్థాల రవాణాపై నల్గొండ,జనగాం జిల్లాలలోని ఎంటర్ ప్రైజర్ లకు సంబంధాలు ఉన్నట్లు, దీనిపై ప్రత్యేక పోలీస్ బృందాలతో ముమ్మరంగా తనిఖీలు, చేపడుతున్నట్లు డీసీపీ తెలిపారు.





# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాగారం శంకర్



భువనగిరి,మార్చ్ 23(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఎస్సి విభాగంఅధ్యక్షులు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జన్మదిన వేడుకల్లో,పాల్గొని శు భాకాంక్షలు తెలిపిన పిసిసి ఎస్సి విభాగం రాష్ట్ర కన్వీనర్ నాగారం శంకర్ యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, యాదాద్రిభువనగిరి జిల్లా, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బర్రె నరేష్ జిల్లా కాంగ్రెస్,ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు కొండాపురం,గణేష్,యువజన కాంగ్రెస్ అసెంబ్లీ,ప్రధాన కార్యదర్శి పిల్లి సాయి తదితరులు పాల్గొని కేక్ కట్ చేపించి శాలువాతో మరియు, జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నాగారం,శంకర్ మాట్లాడుతూ ప్రీతం, భవిష్యత్తులో,ఇంకా ఉన్నత పదవులు అధిరోహిం చాలని కాంగ్రెస్ పార్టీలో విద్యార్థి దశ నుంచి నేటి వరకు వివిధ హోదాలలో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారని అన్నారు. తెలంగాణ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ,అధికారంలోకి రావడానికి, ప్రీతం కృషి చాలా గొప్పదని ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలనిఆకాంక్షించారు.

# తాగునీరు ప్రతి ఒక్కరికి అందించాల్సిన బాధ్యత అధికారులు చేపట్టాలి




నడిగూడెం, మార్చి 23 ,ప్రజా జ్యోతి: నడిగూడెం మండలంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ నడిగూడెం మండలంలో ప్రతి ఒక్క గ్రామానికి వేసవికాలం దృష్ట్యా తాగునీరు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని ఆదేశించారు, గ్రామాల్లో బోరింగులు ,ఓవర్ హెడ్ ట్యాంకులను అధికారులు పర్యవేక్షించాలని, ఎక్కడైనా తాగునీరు అందని ప్రదేశాలను గ్రామపంచాయతీ ట్యాంకర్లను ఉపయోగించి నీటి సరఫరా చేయాలని ఆదేశించారు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు, ప్రతిరోజు సంబంధిత అధికారులు స్పెషల్ ఆఫీసర్లు విధిగా ఆయా గ్రామాల్లో పర్యవేక్షణ చేయాలని సూచించారు, గ్రామ ప్రజలు నీటి విషయంలో ఇబ్బందులకు గురైతే పూర్తి బాధ్యత అక్కడ ఉన్న అధికారి బాధ్యత వహించాల్సి వస్తుందని , ప్రత్యన్నయ్య ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు, వైద్య ఆరోగ్య శాఖలో సీజనల్ వ్యాధులు దృశ్య ఆశాక అధికారులు, సిబ్బంది మొత్తం అప్రమత్తంగా ఉండాలని సూచించారు కార్యక్రమంలో తాసిల్దార్ హేమమాలిని, జడ్పిటిసి బాణాల కవిత నాగరాజు, ఎంపీడీవో ఇమామ్ , ఎంపీటీసీలు పళ్ళ నర్సిరెడ్డి, గార్లపాటి మాలతి శ్రీనివాసరెడ్డి, గుండు శ్రీనివాస్, బడేటి వెంకటేశ్వర్లు, ప్రత్యేక అధికారులు మరియు కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...



# మాస్టర్ మైండ్స్ పాఠశాలలో ఘనంగా హోలీ వేడుకలు

కోదాడ టౌన్ మార్చి 23 ( ప్రజా జ్యోతి): స్థానిక మాస్టర్ మైండ్స్ పాఠశాలలో హోలీ వేడుకలను బాలబాలికలు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పి. కిరణ్ కుమార్ పాల్గొని బాలబాలికలకు హోలీ ప్రత్యేకతను వివరించడం జరిగింది ఈ హోలీ ని సహజ సిద్ధమైన రంగులను మాత్రమే వాడాలని వివరించారు. మన ఇంట్లోనే లభ్యమయ్యే పసుపు, కుంకుమ నీటితో తయారు చేసుకొని ఆనందంగా ఉత్సాహంగా ఆరోగ్యంగా జరుపుకోవాలని సూచించారు. ఈ వేడుకలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొని ఈ హోలీని ఆనందంగా జరుపుకున్నారు.

# వడగండ్లతో రాలి పాయే, సాగు నీరు లేక ఎండి పాయే అన్నదాతలను అందుకోవాలి

## ఎంపీపీ

రాజపేట, మార్చి 23 (ప్రజా జ్యోతి) : రాజపేట మండలంలో అన్నదాతలు ఏ సీజన్లోనైనా ఇబ్బందులు పడుతున్నారని అతివృష్టి, అనావృష్టి, వడగండ్ల వానతో పంటలు తీవ్రంగా నష్టపోతున్నారని అప్పుల పాలవుతున్నారని రాజపేట ఎంపీపీ గోపగాని బాలమణి అన్నారు. శనివారం రాజపేట మండల పరిషత్ కార్యాలయం లో జనరల్ బాడీ సమావేశంలో ఆమె మాట్లాడారు. అప్పుడు ధాన్యం రాలిపోవడం ఎప్పుడూ పంటలు ఎండిపోవడం జరుగుతున్నాయన్నారు. ఏ కారణం చేతనైనా నష్టపోయిన పంటలకు రైతులకు ఎలాంటి షరతులు లేకుండా నష్టపరిహారం ఎకరానికి పదివేల రూపాయలు చెల్లించి ఆదుకోవాలని ఎంపీపీ కోరారు.

# ఇంక్విలాబ్ జిందాబాద్. షాహిద్ భగత్ సింగ్

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి వేడుకలు

దేవరకొండ మార్చి 23 (ప్రజాజ్యోతి ) భారత స్వాతంత్ర సమరయోధుడు, ప్రఖ్యాత ఉద్యమకారుడు, ఢిల్లీ వీధిలో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్యపరిచి విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చి ప్రజలో ఉద్యమ పోరాట పటిమలను రగిలించి భారత స్వాతంత్ర్యోద్యమం లో పోరాడిన అత్యంత ప్రభావశీలుడు మన భగత్ సింగ్ ఈ కారణంగానే ఆయనను షహీద్ భగత్ సింగ్ గా కొనియాడబడుతున్నాడు అని డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ తన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు .స్థానిక దేవరకొండ పట్టణం లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిపారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి శ్రద్ధాంజలి ఘటించారు. పంజాబ్ రాష్ట్రంలో జన్మించి బ్రిటిష్ అధికారులపై తిరుగుబాటు చేసి మన దేశానికి స్వతంత్ర పోరాటంలో ప్రాణాలను లెక్కచేయకుండా స్వాతంత్ర ఉద్యమ కారుడుగా నా జీవితాన్ని దేశం కోసం అంకితం చేస్తానని నాకు మరో కోరిక లేదని చాటి చెప్పారు. అని వివరించారు భగత్ సింగ్ తో పాటు మరో ఇద్దరు విప్లవకారులైన సుకుదేవ్,రాజు గురు లను కూడా మార్చి 23న ఉరి తీయడం జరిగింది ఈ సందర్భంగా మార్చి 23న వారి వర్ధంతిని జరుపుకుంటున్నామని వివరించాడు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్,రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కోశాధికారి పంగునూరు లింగయ్య,బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చొల్లేటి భాస్కరాచారి, చందంపేట మాజీ జెడ్పిటిసి బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, డిండి మాజీ జడ్పిటిసి నల్ల పెద్దయ్య, స్వర్ణకారుల రాష్ట్ర కార్యదర్శి కూరెళ్ళ కృష్ణమ్మ చారి,ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు నాగయ్య ముదిరాజ్, ఆర్యవైశ్య సంఘం వాణిజ్య సెల్ జిల్లా నాయకులు ఆలంపల్లి శ్రీనివాసులు,వడ్డెర సంఘం పట్టణ అధ్యక్షులు వరికుప్పల శ్రీను (ఎక్స్ ఆర్మీ), మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవరకొండ ఎస్.కె బురానుద్దీన్, నల్ల వెంకటయ్య,నల్ల మనోహర్, వనం బుచ్చయ్య, గిరి తదితరులు పాల్గొన్నారు.





# నీటి ఎద్దడి నివారణకు పటిష్ట చర్యలు

## కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ

కోదాడ టౌన్ మార్చి 23 (ప్రజా జ్యోతి): వేసవిలో పట్టణ ప్రజలకు తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని ఆర్డీవో సూర్యనారాయణ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులతో త్రాగునీటి ఎద్దడి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా... తాగునీటి సమస్యలను



అధికారులను అడిగి తెలుసుకున్నారు. . పైప్ లైన్ లీకేజీ లు ఏర్పడితే వెంటనే స్పందించి వాటిని మరమ్మతులు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రజలకు గ్రామాలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.నెలలో మూడు సార్లు తాగెనీటి ట్యాంకులను శుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు. శుభ్రపరిచిన తేదీని ట్యాంక్ ఫిల్లర్పై రాయడంతో పాటు రిజిస్టర్లో నమోదు చేయాలని తెలిపారు. తాగునీటి ట్యాంక్ పరిసరాలలో వ్యర్థాలు, చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# మోడీ సంస్కరణలకు వ్యతిరేకంగా యువకులు ఉద్యమించాలి

## భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు.

ఆలేరు, మార్చి 23, (ప్రజాజ్యోతి): దేశంలో బ్రాహ్మణి యాప్ ఆసిజానికి వ్యతిరేకంగా మోడీ తీసుకు వస్తున్న సంస్కరణలకు వ్యతిరేకంగా యువకులు, ప్రజల ఉద్యమించాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి, భారత కార్మిక సంఘాల సమైక్య జిల్లా అధ్యక్షుడు గడ్డం నాగరాజు లు పిలుపునిచ్చారు. శనివారం న్యూ డెమోక్రసీ కార్యాలయంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని రద్దు చేయాలని మోడీ ప్రభుత్వం పునుకుంటున్నదని, ఈ డి, సిబిఐ పేరుతో దాడులు చేస్తూ రాష్ట్రంలో ఉన్న బిజెపి వ్యతిరేక వ్యక్తులపై దాడులు నిర్వహిస్తూ భయానక వాతావరణం నెలకొల్పుతూ తిరిగి అధికారంలోకి రావడానికి పన్నాగాలు పన్నుతుందని ఆరోపించారు. వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న రైతాంగ మీద ఉక్కు పాదం మోపిన మోడీ భగత్ సింగ్ స్ఫూర్తితో యువకులు ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె అడవయ్య, ఇక్కిరి సహదేవ్, మామిడాల సోమయ్య, నేరేడు స్వామి, టంగుటూరు మాజీ సర్పంచ్ కట్ట నరసింహారెడ్డి, ఇక్కిరి శ్రీను, ఈ బీరయ్య, పంజాల మురళి, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మామిడాల ప్రవీణ్, మామిడాల మహేష్ తదితరులు ఉన్నారు.



# తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

**ఫీల్డ్ అసిస్టెంట్ల అక్రమాలపై చర్యలు తీసుకోవాలి**




రాజపేట మార్చి 23 (ప్రజా జ్యోతి) మండలంలోని అన్ని గ్రామాలలో ప్రత్యేక అధికారులు తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, పారిశుధ్య వీధి దీపాల విషయంలో జాగ్రత్తలు వహించాలని, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల అక్రమాలపై చర్యలు తీసుకోవాలని రాజపేట మండల పరిషత్ జనరల్ బాడీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. శనివారం రాజపేట మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచుల పదవీకాలం మిగడంతో ప్రత్యేక అధికారులతో, ఎంపీటీసీలతో మండల పరిధిలోని వివిధ శాఖల అధికారులతో ఎంపీపీ గోపగాని బాలమణి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే. నాగవేణి, జెడ్పిటిసి సభ్యులు చామకూర గోపాల్ గౌడ్, సూపరిండెంట్ హరిత దేవి లు పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారులుమాట్లాడగా ఎంపీపీ గోపగాని బాలమణి , రాజపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజులు మాట్లాడుతూ ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజలకు కనీస అవసరాలైన తాగునీటి సమస్య పారిశుధ్యం వీధిదీపాలు ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, బేగంపేట ఎంపీటీసీ లేగల శ్రీలత, రేణుకుంట ఎంపీటీసీ బొద్దుల మౌనిక,రాజపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజులు మాట్లాడుతూ మండలంలోని అనేక గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లు పని చేయని కూలీలకు హాజరు వేస్తూ కుమ్మక్కై నిధులు దుర్వినియోగం చేస్తున్నారని, పనిచేస్తున్న కూలీలకు సరైన కూలీ డబ్బులు ఇవ్వడంలేదని ఆరోపించారు. ఉపాధి హామీ పథకం ద్వారా రోడ్డుపక్క పెరిగిన చెట్లను తొలగించాలని, రాజపేట బురుజుగోడ పరిధిలో మరియు కందకంలో చెట్లను తొలగించాలని తెలిపారు. ఏడు సంవత్సరాల క్రితం పాముకుంట గ్రామంలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన గ్రామపంచాయతీ భవన పిల్లర్లను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ స్థలాన్ని రక్షించాలని వినతి పత్రం అందజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడ వద్ద అక్రమంగా నిర్మిస్తున్న షెడ్డు నిర్మాణాన్ని వెంటనే తొలగించాలని ఎంపీటీసీ దాచేపల్లి రాజు కోరగా 24 గంటల్లో పోలీసుల సహకారంతో తప్పకుండా తొలగిస్తానని ఎంపీ ఓ దినకర్ హామీ ఇచ్చారు. విద్యుత్ కోతలు లేవని, సరఫరాలో అంతరాయం ఉన్న సమయంలో వినియోగదారుని కోరిక మేరకు కొద్ది సమయం విద్యుత్తు సరఫరా అంతరాయం కలుగుతుందని ఏఈ చంద్రశేఖర్ తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారిని మాధవి మాట్లాడుతూ మండలంలో 413 ఎకరాల వరి పంట నీటి సరఫరా లేక ఎండిపోయాయని తెలిపారు. బేగంపేటలో విబికే పనితీరు అసంతృప్తిగా ఉందని ఎంపీటీసీ ఆరోపించారు. జూన్ 4వ, తేదీ వరకు ఎంపీటీసీల పదవీకాలం ముగియడంతో ఇదే చివరి జనరల్ బాడీ సమావేశంగా భావించి పలువురు ఎంపీటీసీలు మాట్లాడారు. అధికారులు గత టీఆర్ఎస్ అధికార పార్టీ అభివృద్ధి విషయంలో సహకరించలేదని రేణికుంట ఎంపీటీసీ బొద్దుల మౌనిక అన్నారు. కొందరు శాఖ అధికారులు రాకపోవడం మరికొందరు నివేదికలు సమర్పించక పోవడం పట్ల ఎంపీడీవో నాగవేణి అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు దాచేపల్లి రాజు, బుడిగ రేణుక , లేగల శ్రీలత , ఎర్రోళ్ల స్వరూప, పారుపల్లి సుమలత, ఎడ్ల నరేష్ రెడ్డి, ఏవో మాధవి, పంచాయతీరాజ్ ఏఈ పూర్ణచంద్రరావు, అంగన్వాడి సూపర్వైజర్లు అండాలు రమణకుమారి, విద్యుత్తు ఏఈ చంద్రశేఖర్, పశుసంవర్ధక శాఖ ఏఈ చంద్రారెడ్డి, ఈజీఎస్ కరుణాకర్, ఏపిఎం నరసింహ, ఎంపీ ఓ దినకర్, ఆర్ ఐ సలీం, తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు




కొండమల్లేపల్లి మార్చి 23 ప్రజా జ్యోతి: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) కొండమల్లేపల్లి శాఖ ఆధ్వర్యంలో శనివారం రోజున కొండమల్లేపల్లి పట్టణంలో ఘనంగా భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, గారి వర్ధంతి కార్యక్రమాన్ని కొండమల్లేపల్లి చౌరస్తా వద్ద విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఏబీవీపీ నాయకులు భగత్ సింగ్, సుఖ్ దేవ్ , రాజ్ గురు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు వారు మాట్లాడుతూ భగత్ సింగ్ పేరు వింటే చాలు ప్రతి భారతీయుడి గుండె గర్వంతో ఉప్పొంగుతుంది.. రోమాలు నిక్కబొడుచుకుంటాయి. చిన్నతనం నుంచి స్వాతంత్ర కాంక్షతో రగిలిపోయి బ్రిటిషర్లపై తిరుగుబాటు చేసి భరతమాత కోసం 23 ఏళ్ల వయసులోనే ఉరి కొయ్యను ముద్దాడిన వీరుడని, వారి అడుగుజాడల్లో యువత నడవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో లింగాల రాకేష్, యలమల గోపీచంద్ , అంకురి శ్రీకాంత్, రాజేష్ ,అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## రాజపేట బాలికల స్కూల్ పరీక్షా కేంద్రానికి లైట్లు, ఫ్యాన్లు అందజేత




రాజాపేట, మార్చి 23 (ప్రజాజ్యోతి) : రాజపేటలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్సి పరీక్షా కేంద్రానికి విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా రాజపేట గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి దినకర్, కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డిలు 10 లైట్లు ఎనిమిది ఫ్యాన్లు అందజేయగా వారికి ప్రధానోపాధ్యాయురాలు మాధవి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల రాజాపేట నందు పదవ తరగతి పరీక్షా కేంద్రం ఏర్పాటు చేసినందువలన పరీక్ష ఏర్పాట్లలో భాగంగా రాజాపేట గ్రామపంచాయతీ వారి సహకారంతో 10 లైట్లు 8 ఫ్యాన్లు ఏర్పాటు జేశారన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి, ఉపాధ్యాయునుల బృందం గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారికి సెక్రటరీకి గ్రామ పెద్దలకు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపినారు.

## ఘనంగా భగత్ సింగ్ 93వ వర్ధంతి

కోదాడ టౌన్ మార్చి 23 (ప్రజా జ్యోతి): కోదాడలో భగత్ సింగ్ 93వ వర్ధంతి వామపక్ష రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొడ్డ వెంకటయ్య, ఐఎఫ్టియు నాయకులు ఒక్క వంతల నరసింహారావు, సిఐటియు కోదాడ టౌన్ కార్యదర్శి ఎం ముత్యాలు, రైతు సంఘం నాయకులు బొల్లు ప్రసాద్, ఉదయగిరి ,షేక్ మీరా, గౌరె ముచ్చు మరి యన్న ,నర్సిరెడ్డి త పాల్గొన్నారు





## ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి

**చిలుకూరులో సీపీఐ భవన్లో భగత్ సింగ్ చిత్రపటంకు పూలమాల వేస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు**

చిలుకూరు మార్చి 23 (ప్రజాజ్యోతి): చిలుకూరు సీపీఐ భవన్ లో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో మతోన్మాద శక్తులను ఓడిద్దాం అని అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేసిన కేంద్ర ప్రభుత్వంకు తగిన గుణపాఠం చెబుతామని అన్నారు. వచ్చే ఎన్నికల్లో నిరుద్యోగులు మోదీని ఓడించడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు అనంతుల రాము, కదారు మధు, షేక్ రఫీ, అంబటి శేఖర్, మోదిన్ పాషా, జిలాని భాష తదితరులు పాల్గొన్నారు

## నగదు పట్టివేత

తిరుమలగిరి మార్చి 23 (ప్రజా జ్యోతి): తిరుమలగిరి మండల కేంద్రంలోని వెలిశాల గ్రామంలో ఎన్నికల కోడ్ సందర్భంగా ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ వద్ద తొండ గ్రామానికి చెందిన భాష్పాల సోమ నరసయ్య వద్ద 50వేల రెండు వందల రూపాయలు పట్టుకొని సీజ్ చేసామని ఎస్సై కే సత్యనారాయణ గౌడ్ తెలిపారు.



## క్విజ్ పోటీల్లో కెఆర్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ప్రథమ స్థానం



కోదాడ టౌన్ మార్చి 23 ( ప్రజాజ్యోతి): వరంగల్ జిల్లా వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో కోదాడ కేఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రథమ స్థానం కైవసం చేసుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎం నాగు తెలిపారు. ఈ సందర్భంగా క్విజ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన బిఏ విద్యార్థులు నాగు నాయక్ ,లావణ్య, బి గణేష్, జూనియర్స్ విభాగంలో అనిల్ రాకేష్ భూమిక లను కళాశాల ప్రిన్సిపాల్ నాగు నాయక్ అధ్యాపకులు ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్ర ఆధ్యాపకులు రామారావు సైదులు డాక్టర్ నిర్మల ,రఫీ, రాజు సైదమ్మ, సైదులు తదితరులు ఉన్నారు.

## పెంచిన టెట్ ఫీజును తక్షణమే తగ్గించాలి

**బీఆర్ఎస్ విద్యార్థి నాయకులు మట్టిపల్లి వెంకట్**



తుంగతుర్తి మార్చి 23 (ప్రజా జ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం టెట్ ఫీజు పెంచడం సరికాదని పెంచిన ఫీజును తక్షణమే తగ్గించాలని బీఆర్ఎస్ విద్యార్థి నాయకులు మట్టిపల్లి వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రం లో ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వం ఫీజు ఒక పేపర్ రూ.200, రెండవ పేపర్ రాస్తే రూ.300 ఫీజు మాత్రమే వసూలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు వున్న ప్రభుత్వం రూ.1000రూపాయలు రెండవ పేపర్ రాస్తే రూ.2000 రూపాయలు పెంచడం సరికాదన్నారు. పెంచిన ఫీజులతో నిరుపేద మధ్యతరగతి అభ్యర్థులపై చాలా భారం పడుతుందన్నారు.పేద మధ్య తరగతి విద్యార్థుల పై భారం మోపడం దుర్మార్గమని ఆయన అన్నారు.అదే విధంగా 11జిల్లా లోనే పరీక్ష నిర్వహిస్తా మనడం సరైంది కాదని,అలా నిర్వహిస్తే విద్యార్థులకు దూర బారంతో పాటు ఆర్థిక భారం పడుతుందన్నారు. మొత్తం 33 జిల్లా కేంద్రాల్లోనే పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో అభ్యర్థుల తో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షేక్ శాబుద్దీన్,కుంట మధు,పరాల సతీష్ మల్లేష్,కోమరమల్లు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులు సహకరించాలి

**ఏఈ సైదా**

నడిగూడెం ,మార్చి 23 ,ప్రజా జ్యోతి: నేడు నడిగూడెం గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేతకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని మండల విద్యుత్ ఏఈ షేక్ సైదా కోరారు. గ్రామంలో గల కరెంటు తీగల కు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలను తొలగించుట కొరకు 24-03-24 న ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నందున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# ప్రైవేట్ ఆస్పత్రులలో డిఎంహెచ్ ఓ ఆకస్మిక తనిఖీలు

**అనుమతి లేని ల్యాబ్, ఫిజియోథెరపీ, ఎక్సరే మూసివేత....**
**రెన్యువల్ చేయని వసంతి ఆర్థోపెడిక్ ఆసుపత్రికి రెండు రోజుల గడువు....**
**సిజీరియన్ శాతం ఎక్కువగా ఉన్న ఆసుపత్రులకు నోటీసులు...**




కోదాడ టౌన్ మార్చి 23 ( ప్రజా జ్యోతి): ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సిజేరియన్ కాకుండా నార్మల్ డెలివరీ డాక్టర్లు ప్రాధాన్యత ఇవ్వాలని లేనిపక్షంలో ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని డిఎంహెచ్ఓ కోటాచలం హెచ్చరించారు. శనివారం పట్టణంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులను డిఎంహెచ్ఓ



ఆధ్వర్యంలో ఆకస్మిక తనికి నిర్వహించారు.రెన్యువల్ చేయని వసంతి ఆర్థోపెడిక్ ఆసుపత్రికి రెండు రోజుల గడువు ఇచ్చినారు. ఆసుపత్రిలోని అనుమతి లేని లాబ్, ఫిజియోథెరపీ, ఎక్స్ రే ల్యాబ్ లను సీజ్ చేశారు. ఆసుపత్రిలోని అర్హత లేని సిబ్బందిని ఏర్పాటు చేశారని తక్షణమే అందరిని తొలగించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన ప్రతి ల్యాబ్ కు సంబంధించి క్వాలిఫైడ్ టెక్నీషియన్లు ఉండాలని సూచించారు. ఆస్పత్రిలో నిర్వహిస్తున్న మెడికల్ దుకాణాలలో ఫార్మసిస్టును ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా సిజీరియన్ శాతం ఎక్కువగా ఉన్న జిల్లాలోని 11 ప్రైవేట్ ఆసుపత్రుల కు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. వసంతి ఆర్థోపెడిక్ కేర్ హాస్పటల్ డిసెంబర్ 30, 2022 హాస్పటల్కు పర్మిషన్ అయిపోయిందని హాస్పటల్ పర్మిషన్ తీసుకోవాలని రెండు సార్లు నోటీసులు జారీ చేసిన పట్టించుకోలేదని తెలిపారు. రెండు మూడు రోజుల్లో పర్మిషన్ తీసుకోపోతే హాస్పిటల్ సీజ్ చేస్తామని హెచ్చరించారు.

అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.కోదాడలో పలు ప్రైవేట్ వైద్యశాలలను,ల్యాబ్, స్కానింగ్ సెంటర్ లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్కానింగ్ సెంటర్ ల లో లింగ నిర్ధారణ పరీక్షలు, అబార్షన్ లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం..

# చిలుకూరులో చలివేంద్రం ప్రారంభం

**చిలుకూరులో చలివేంద్రంను ప్రారంభిస్తున్న తహసీల్దార్ ధ్రువ కుమార్**




చిలుకూరు : మార్చి 23 (ప్రజాజ్యోతి): చిలుకూరు బస్టాండ్ సెంటర్ మీసేవ నిర్వాహకుడు వీరబాబు ఏర్పాటుచేసిన చలివేంద్రం శనివారం తహసీల్దార్ ధ్రువకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం హర్షనీయం అని అన్నారు. నీటిని వృధా చేయవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ మంజుల, చిలుకూరు పీఏసీఎస్ చైర్మన్ అలసకాని జనార్ధన్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మల్లం వెంకటేశ్వర్లు, కొల్లు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ స్ఫూర్తి ఆదర్శం




భూదాన్ పోచంపల్లి, మార్చ్ 23 (ప్రజాజ్యోతి): భగత్ సింగ్ స్ఫూర్తితో యువత మతోన్మాద వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని సిపిఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి అన్నారు. దేశం కోసం అతి చిన్న వయసులోనే ప్రాణాలర్పించిన భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని పోచంపల్లి పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి మాట్లాడుతూ దేశం కోసం అతి చిన్న వయసులోనే ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉరికొయ్యలను ముద్దాడి ప్రాణాలర్పించిన భగత్ సింగ్ రాజుగురు సుఖదేవులను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రారెడ్డి విష్ణు మధు జగన్ సాయి అలి పరమేష్ శివకుమార్ యాదగిరి పాల్గొన్నారు.

# బోందుగుల గుడు షేఫర్డు

**ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం**




రాజపేట, మార్చి 23 (ప్రజా జ్యోతి) :రాజాపేట మండలంలోని బోందుగుల గ్రామం లో నీ గుడు షేఫర్డు ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు నాగరాజు వివరాలు తెలిపారు .ఉపాధ్యాయులుగా. 6వ. 7వ. తరగతి విద్యార్థులు పాత్రను పోషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగ రాజు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, విధ్యార్థులు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి చెక్కు అందజేత

**వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య**

మునగాల మార్చి 23 (ప్రజాజ్యోతి): సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 25 వేల రూపాయల చెక్కును వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య బాధితునికి అందజేశారు. మునగాల మండల కేంద్రానికి చెందిన రాయల శేషయ్య అనారోగ్య కారణాలవల్ల ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందినారు. ఇట్టి సమాచారాన్ని కోదాడ ఎమ్మెల్యే యన్ పద్మావతి రెడ్డి తెలియజేయగా వెంటనే సీఎం సహాయ నిధి నుండి 25 వెయ్యి రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేద ప్రజలకు వరంలా మారాయని పనిచేసే ప్రభుత్వానికి అండగా ఉండాలని వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కాసర్ల కోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేనెపల్లి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించాలి మిట్స్‌లో ఒరాకిల్ సాఫ్ట్ వేర్ కంపెనీ ప్రతినిధులు అవగాహన సదస్సు

**చిలుకూరు మండల పరిధిలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కంపెనీ ప్రతినిధి సుష్మ**
**అవగాహన సదస్సులో పాల్గొన్న ఇంజనీరింగ్ విద్యార్థులు**



చిలుకూరు మార్చి 23 (ప్రజాజ్యోతి): ఇంజనీరింగ్ విద్యార్థులు సబ్జెక్టులతో పాటు ఇంగ్లీష్ భాష పై సంపూర్ణంగా పట్టు సాధించాలని బెంగళూరుకు చెందిన వరాకిల్ సాఫ్ట్ వేర్ కంపెనీ ప్రతినిధి సుష్మ సూచించారు. శనివారం మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ఒరాకిల్ సాఫ్ట్ వేర్ కంపెనీ ప్రతినిధులు సాఫ్ట్ వేర్ రంగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు సులభ పద్ధతిలో, ప్రాక్టికల్ పద్ధతిలో ప్రతి అంశం నేర్చుకోవాలని అన్నారు. ప్రధానంగా ఇంజనీరింగ్ విద్యార్థులు స్కిల్స్ అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ప్రపంచంలో గొప్ప గొప్ప ఇంజనీర్లు అందరూ గ్రామీణ ప్రాంతాలలోని కళాశాల నుండి వచ్చిన వారే అన్నారు. ప్రతి విద్యార్థి కళాశాలలో అందిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకొని జీవితం ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమామహేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ నర్సిరెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, పలువురు కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కిసాన్ మోర్చా అధికార ప్రతినిధిగా బందెల సుభాష్

**పాశం భాస్కర్ నుండి నియామక పత్రం అందుకుంటున్న సుభాష్**

ఆలేరు, మార్చి 23, (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా కిసాన్ మోర్చా అధికార ప్రతినిధిగా ఆలేర్ పట్టణానికి చెందిన బందెల సుభాష్ నో నియమిస్తూ శనివారం జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫకీర్ రాజేందర్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా బందెల సుభాష్ మాట్లాడుతూ రైతు లేనిదే రాజ్యం లేదు అని ఎండనక, వాననక, చలనగా ప్రకృతి వైపరీత్యాలను రైతులు ఎదుర్కొంటూ శ్రమిస్తేనే ప్రతి ఒక్కరి నోటిలోకి ఐదు వేళ్ళు వెళ్తాయని అలాంటి రైతులకు ఏదైనా సమస్య వస్తే అందరూ కలిసి వారికి సహకరించాలని, తనవంతుగా ఆలేరుతో పాటు జిల్లాలో రైతుల ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఎల్లవేళల నిరంతరం పోరాడుతూ రైతులకు అండగా ఉంటానని అన్నారు. తన నియమాకానికి సహకరించిన జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఉట్కూరి అశోక్ గౌడ్, శివకుమార్, కాదూరి అచ్చయ్య, రాష్ట్ర ఓబీసీ కార్యదర్శి కామిటికారి కృష్ణ, తునికి దశరథ, సముద్రాల(ఐడియా) శ్రీనివాస్, పట్టణ కమిటీ అధ్యక్షుడు నంద గంగేష్, సీనియర్ నాయకులు కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.



# మోతె మండల నూతన ప్రెస్ క్లబ్ ఏకగ్రీవ ఎన్నిక!!

**అధ్యక్షులుగా కోటి ,ప్రధాన కార్యదర్శి సాయికృష్ణ..**
**ఉపాధ్యక్షుడిగా వెంకన్న**

మోతె మార్చి 23 (ప్రజాజ్యోతి): మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ ఎన్నిక శనివారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గతంలో వేసిన కమిటీకి రాజీనామా చేస్తూ.. నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మలోత్ కోటి ,ప్రధాన కార్యదర్శిగా ఏర్పుల సాయికృష్ణ, ఉపాధ్యక్షుడిగా గురిజాల వెంకన్న ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కమిటి సభ్యునిగా కొల రవీందర్, అధ్యక్షులుగా ఎన్నికయిన కోటి మాట్లాడుతూ... కృతజ్ఞతలు తెలిపారు. మండల ప్రజలకు ప్రభుత్వనికి మధ్య వారధిగా ఉంటూ సమస్యలు వెలికితీస్తామని అన్నారు. తోటి పత్రిక మిత్రులతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.



## తెలంగాణ రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం



మునగాల మార్చి 23 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు సుంకెట అన్వేష్ రెడ్డిని గాంధీ భవన్‌లో ఘనంగా సన్మానించి న కిసాన్ కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు అశోక్. ఈకార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొండపాటి ఆది రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధు సూధన్ రెడ్డి లు పాల్గొన్నారు.

## నేటి నుండి గుండ్ల గూడెంలో రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు

**క్రీడాకారులతో పూల నాగయ్య**



ఆలేరు, మార్చి 23, (ప్రజాజ్యోతి): ఈనెల 23, 24 తేదీలలో తెలంగాణ రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ధనుంజయ్ తెలిపారు. ఆలేరు మండలం గుండ్ల గూడెం గ్రామంలోని సిఎస్ఐ హై స్కూల్ గ్రౌండ్ లో రెండు రోజులపాటు క్రీడా పోటీలు జరగనున్నాయని, ఈరోజు జిల్లాలకు చెందిన 400 మంది సబ్ జూనియర్ బాలులు పాల్గొన్నారు. మొదటిరోజు సాఫ్ట్ బాల్ రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ రెడ్డి హాజరయ్యారు. శనివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమానికి హాజరైన ఒలంపిక్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం నుండి పూల నాగయ్య క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. రెండు రోజులపాటు జరిగే ఈ పోటీలలో క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నవీన్ కుమార్, శోభన్ బాబు, అభిషేక్, రేణుక, ఉమ్మడి నల్గొండ జిల్లా కార్యదర్శి నాగిరెడ్డి, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరేశం, మాదాసు జోసెఫ్, మధుసూదన్, నరేష్ నాయక్, ఉభయ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నాయకులు నాతి మల్లేశం, ఏ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఆర్పీఎఫ్ బలగాలతో

### సమస్యాత్మక ప్రాంతాలలో కవాతు

మునగాల మార్చి 23 (ప్రజా జ్యోతి): రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మునగాల మండలంలోని సమస్య ఆత్మక ప్రాంతాలైన నరసింహుల గూడెం, కలుకోవా, జగన్నాధపురం, నారాయణగూడ గ్రామాలలో సెంట్రల్ ఫోర్స్ (సీ ఆర్ పీ ఎఫ్)లతో మునగాల మండల సర్కిల్ సిఐడి రామకృష్ణారెడ్డి మునగాల మండల ఎస్సై బి అంజిరెడ్డి ఆధ్వర్యంలో (ఫ్లాగ్ మార్చ్) కవాతు నిర్వహించారు.



# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పల్లె రామిరెడ్డి మృతి



మునగాల మార్చి 23 (ప్రజా జ్యోతి): మునగాల మండల పరిధిలోని నారయణగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పల్లె రామిరెడ్డి(75) ట్రాక్టర్ ప్రమాదం లో మృతి చెందారు. నారాయణ గూడెం గ్రామంలో సిసి రోడ్లు నిర్మాణ పనులు చేస్తుండగా పరిశీలించడానికి వచ్చిన రామి రెడ్డి తన సొంత ట్రాక్టర్ పై ఇంటికెళుతుండగా బిపి డౌన్ కావడంతో ట్రాక్టర్ పై నుండి కింద పడి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రామీ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని, గ్రామ అభివృద్ధిలో శక్తివంచన లేకుండా కృషి చేసిన గొప్ప వ్యక్తి అయన అని గ్రామస్తులు అన్నారు. మునగాల మండలం కేంద్రం నుండి వయ నారాయణ గూడెం మీదుగా నడిగూడెం వరకు బీటీ రోడ్డు మంజూరు చేయడంలో కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు.

రామిరెడ్డి మృతి పట్ల రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు కెప్టెన్ యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే యన్. పద్మావతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, చింతకుంట్ల లక్ష్మి నారాయణ రెడ్డి, ఎంపిపి యలక బిందు నరేందర్ రెడ్డి, జడ్పీటిసి సభ్యురాలు నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు, జానకి రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, సంజీవరావు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతాపం తెలియజేశారు.

## అక్రమ నల్ల కలెక్షన్లను తొలగించాలి

**డాక్టర్ వేమూరి సత్యనారాయణ**




మునగాల మార్చి 23 (ప్రజాజ్యోతి): మునగాల మండలం నరసింహపురం గ్రామంలో మెయిన్ వాటర్ పైప్ లైన్ కు ఏర్పాటుచేసిన అక్రమ నల్ల కలెక్షన్లను తొలగించి గ్రామంలో ఏర్పడిన నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని నరసింహపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసింహపురం గ్రామంలో ప్రస్తుతం నీటి ఇబ్బంది ఎక్కువగా ఉన్న కారణంగా ఓవర్ హెడ్ ట్యాంకు వెళ్లే మెయిన్ పైపుకి ఏర్పాటు చేసిన అక్రమ నల్లా కలెక్షన్ల వల్ల నీరు వృధాగా పోయి గ్రామ ప్రజలు నీటి కోసం తీర్వ ఇబ్బందులు గురవుతున్నారని ఇప్పటికే భూగర్భ జలాలు అడుగంటిన నేపథ్యంలో గతంతో పోలిస్తే ప్రస్తుతం ఉన్న బోర్లు సగానికి పైగా పడిపోయిన సందర్భం ఉంది కనుక మునుముందు ఇంకా నీటి సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున నూతన బోరును ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు ఎలాంటి నీటి ఇబ్బందులు లేకుండా చేయాలని కోరుతూ మునగాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కే. రమేష్ దీన్ దయాల్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.

## సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించిన ఎస్సై లచ్చిరెడ్డి

**సామాజిక మాధ్యమాల ద్వారా మోసపోతున్న ప్రజలు**

**బ్యాంకుల, ప్రభుత్వ పథకాల పేరుతో సైబర్ నేరగాళ్ల మోసం**



నాంపల్లి,మార్చి, 23 (ప్రజాజ్యోతి): మండల కేంద్రం లోని స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఎస్సై బి లచ్చిరెడ్డి స్థానికులకు సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మేము బ్యాంకు నుంచి మాట్లాడుతున్నామనీ బ్యాంకుల నుంచి ఫోన్ చేసి మీ యొక్క అకౌంట్, ఆధార్ నెంబర్, చెప్పమని అనంతరం ఓటీపీ నెంబర్ చెప్పండనీ అడగడంతో ప్రజలు ప్రలోభాలకు లొంగి చెప్పేయడంతో మనకు తెలియకుండానే మన అకౌంట్లో డబ్బులు మాయమవుతాయని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాల పేరుతో మీకు ఆర్థిక సాయం కింద మీ పేరు మీద లక్ష, రెండు లక్షల రూపాయలు మంజూరైనట్లు ఫోన్ చేస్తారని, బ్యాంక్ అకౌంట్, ఆధార్, ఓటీపీ నెంబర్ చెప్పండనీ ,మీ అకౌంట్లో నేరుగా డబ్బులు జమ అవుతాయని మాయమాటలు చెప్తారని, అలాంటి మాటలను ప్రజలు తొందర పడి నమ్మొద్దని తెలిపారు. ఈ రోజుల్లో స్మార్ట్ ఫోన్ల వల్ల ఉపయోగంతో పాటు నష్టం అంతే ఉందని, ముఖ్యంగా పిల్లలు ఫేస్ బుక్, కొన్ని రకాల లోకల్ యాపులు, ఇన్స్టాగ్రామ్ చేయడంతో సామాజిక మాధ్యమాల ద్వారా వాళ్లు అడిగేటటువంటి అదనపు లింకులు, క్రైమ్ లింకులు ఓపెన్ చేయడంతో అడిగిన సమాచారాన్ని పంపియడంతో మన అకౌంట్లో డబ్బులు మాయమవుతాయని తెలిపారు. ఇలా చాలామంది తెలియక మోసపోతున్నారని, ప్రజలు సైబర్ నేరగాళ్లపట్ల అప్రమత్తంగా ఉండాలని నాంపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి లచ్చిరెడ్డి ప్రజలకు సూచించారు.

## మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మన్నె రాములు



రాజాపేట మార్చి 23 (ప్రజా జ్యోతి) రాజపేట మండలం సింగారం గ్రామానికి చెందిన మన్నె రాములు మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. శనివారం ఘట్కేసర్ ఎన్ఎఫ్సీ నగర్ లో రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఈ ప్రకటన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెప్పాల నర్సింగరావు, జిల్లా నాయకులు గుర్రం నరసింహులు మండల నాయకులు మన్నె యాదగిరి, మీసాల జగన్, మూల పెంటయ్య, మన్నే మల్లేశం, మేదరి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు. మాలల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తానని పదవికి ప్రత్యేక గుర్తింపు తెస్తానని ఎంపిక కు సహకరించిన వారికి ప్రత్యేకంగా మన్నె రాములు కృతజ్ఞతలు చెప్పారు.

## స్పందించిన మిల్లర్లు.... అన్ని మిల్లులలో కొనుగోళ్లు ప్రారంభం

**అపోహలు వీడండి....ధాన్యం కొనుగోళ్ళు సాఫీగా జరుగుతున్నాయి- మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్**

మిర్యాలగూడ, మార్చి 23, ( ప్రజా జ్యోతి ): రైతుల ఆందోళన,మంత్రి, ఎమ్మెల్యే ల హెచ్చరికలతో మిర్యాలగూడ లో మిల్లర్లు దిగివచ్చారు. శనివారం నుండి అన్ని మిల్లుల లో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించారు. పట్టణంలోని స్థానిక మిల్లర్స్ అసోసియేషన్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శివెంకటరమణ చౌదరి, కోశాధికారి చిల్లంచర్ల శ్రీనివాసులు మాట్లాడుతూ కేవలం మహేంద్ర చింట్లు రకం దాన్యం కొనుగోలులో కొద్దిపాటి సమస్య తలెత్తుతుంది తప్ప అన్ని రకాల ధాన్యాలను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే ఎక్కువగానే చెల్లించి కొనుగోలు చేస్తున్నామన్నారు.రైతులు ఆందోళన చెందవద్దని, మిర్యాలగూడ పట్టణంలోని అన్ని మిల్లులు ధాన్యం కొనేందుకు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. మిల్లు యజమానులెవరు దళారులను ప్రోత్సహించడం లేదని రైతులు కూడా గమనించి దళారుల వలలో చిక్కుకోవద్దని కోరారు. రైతుల ఇబ్బందులు తెలుసుకొని డబ్బులు కూడా వెంటనే చెల్లిస్తున్నామని, ఎవరో ఒకరిద్దరు చేసిన పనికి మొత్తం మిల్లర్స్ పై లేనిపోని ఆరోపణలు చేయడం సబబు కాదన్నారు. ఒకేసారి నిత్యం 3 వేల నుండి 3500 వరకు ట్రాక్టర్ల ధాన్యం రావడంతో చిన్న చిన్న సమస్యలే తప్ప రైతులను ఇబ్బంది పెట్టటం తమ నైజం కాదని అన్నారు. రైతు బాగుంటేనే తమ పరిశ్రమ మునగడ ఉంటుందని అన్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులపై తమకు అవగాహన ఉందని రైతు శ్రేయస్సు కోసం మిల్లర్స్ కృషి చేసేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.



# తాగునీటి సమస్యలు లేకుండా చూడాలి :ఎంపీపీ ముప్పాని ఆశ...




మోతె మార్చి 23 (ప్రజాజ్యోతి): త్రాగు నీటి సమస్యలు లేకుండా చూడాలని ఎంపీపీ ముప్పాని ఆశ అన్నారు. శనివారం మండల కేంద్రములోని శ్రీ శక్తి భవన్ లో నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ....వేసవి కాలంలో త్రాగు నీటి సమస్య తో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా గ్రామాల కార్యదర్శి లు అందుబాటులో ఉండి ఎప్పుడు ఏ సమస్య ఉన్న వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం.ఇచ్చి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. పైపులు లీకేజిలు లేకుండా చర్యలు తీసుకోవాలని అద్దె బోర్లు కానీ బావుల నుండి నీటిని సరఫరా చేసి నీటి కొరత ను నివారించాలని ఇప్పటి వరకు అద్దెకు తీసుకున్న బోర్లు నీరు సరిపోక పోతే మేజర్ గ్రామ పంచాయతీలకు సరి పడ నీరు ప్రజలకు అందించాలని కోరారు. ఏప్రిల్ మొదటి వారంలో ఐకెపి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగుతుందని కోతలు మొదలు పెట్టిన రైతులు వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం అమలు చేసే ధరలకు తమ ధాన్యం విక్రయించాలని తెలిపారు. గ్రామాలలో విద్యుత్ సరఫరా ను జాగ్రత్తగా బాధ్యతలు నిర్వహించాలని విద్యుత్ అధికారులకు సూచించారు. వేసవిలో చెరువులలో నీటి నిల్వలు తగ్గి పోవడంతో చెరువులో మట్టిని రైతుల పొలాలకు తోలుకోవాలని భూమిలో సారం పెంచుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు పని ప్రదేశం లో ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందు బాటులో ఉంచి వడ దెబ్బకు గురి కాకుండా జాగ్రత్త లు తీసుకునే విధంగా ప్రతి ఊరు లో ఆశ కార్యకర్తను ఏర్పాటు చేయాలని అధకారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జడ్పీటిసి పందిళ్ళ పల్లి పుల్లా రావు, వైస్ ఎంపీపీ సునీత, తహశీల్దార్ సంఘ మిత్ర, ఎంపీడీవో హారి సింగ్, సూపరింటెండెంట్ వెంకటా చారి, ఎంపీటీసీలు లు కాంపాటి వెంకన్న, విద్యా వతి వెంకట్ రెడ్డి, సంద్ర పద్మ మధు, మద్ది మధు సూదన్ రెడ్డి, కవిత మండల వైద్యాధి కారి నాగరాజు, ఇరిగేషన్ ఏ ఇ లింగయ్య, ఏపిఎం వెంకయ్య, ఏపి ఓ నాగేష్, ఆయాగ్రామాల కార్యదర్శిలు కల్పన, రేణుక, కవిత, సురేష్, సోందు, పూర్ణచందర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురం సొసైటీ నూతన అధ్యక్షులుగా మట్టయ్య

**నూతన అధ్యక్షులుగా మట్టయ్యను సన్మానం చేస్తున్న పలువురు గ్రామస్తులు**



చిలుకూరు, మార్చి 23 (ప్రజాజ్యోతి): చిలుకూరు మండల పరిధిలోని నారాయణపురం ప్రాథమిక సహకార సంఘం తాత్కాలిక అధ్యక్షులుగా దేశబోయిన మట్టయ్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. సంఘం చైర్మన్ సైదులు సంఘంలో అవినీతికి పాల్పడుతూ సంఘం డబ్బులను సొంత అవసరాలకు వాడుకున్నట్లుగా సంఘం డైరెక్టర్లు పలువురు జిల్లా సహకార సంఘం అధికారికి ఫిర్యాదు చేశారు. విచారణలో డబ్బులు దుర్వినియోగం చేసినట్లుగా రుజువు కావడంతో అతన్ని చైర్మన్ విధుల నుండి తొలగించారు. అనంతరం సంఘం కార్యకలాపాల నిర్వహణకు తాత్కాలిక అధ్యక్షులు మట్టయ్యను జిల్లా సహకార సంఘం అధికారి ఆదేశాల మేరకు అతను బాధ్యతలు స్వీకరించారు.

## విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని.. ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**సంబురంగా గౌతమ్ ఇంగ్లిష్ స్కూల్ మీడియం 13వ వార్షికోత్సవ వేడుకలు**
**మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు**



చౌటుప్పల్ మార్చి 23 ( ప్రజా జ్యోతి ) విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని అత్యున్నత శిఖరాలను అధిరోహిచాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 11వ వార్డులోని గౌతమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 13వ వార్షికోత్సవ వేడుకలు శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ వేడుకలను ప్రారంబించారు. ఈ సందర్భంగా చైర్మన్ వెన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యదశ నుంచే క్రమశిక్షణతో ఉండాలన్నారు. అప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందు కోవడానికి అర్హత సాధిస్తారన్నారు. వార్షికోత్సవాలు పాఠశాలల పట్ల విద్యార్థుల్లో నమ్మకం, విశ్వాసాన్ని నింపుతాయన్నారు. క్రమశిక్షణ, ప్రశాంత వాతావరణం, సుందరమైన క్రీడా మైదానాలు, ఉత్తమ ఉపాధ్యాయులు లభించడం విద్యార్థుల అదృష్టమన్నారు. వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత హర్ష వర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, బత్తుల శంకర్, గౌతమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ చిందం గణేష్, గోశికా వినయ్, గుర్రం పాండు రంగం, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరుల పాల్గొన్నారు







## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్, పోలీసుల సంయుక్త దాడులు

**100 లీటర్ల బెల్లం పానకం పారబోత**

తుంగతుర్తి మార్చి 23 (ప్రజాజ్యోతి): ఎక్సైజ్, స్థానిక పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి 100 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసిన సంఘటన శనివారం మండల పరిధిలోని దేవుని గుట్ట తండా గ్రామంలో జరగగా, రావులపల్లి గ్రామంలో చింతకుంట ఏకాంత (30)భర్త యాదగిరి అనే మహిళ ఇంటి వద్ద 5 లీటర్ల సారను సీజ్ చేశారు. సి ఐ శ్రీను నాయక్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని దేవుని గుట్ట తండా, రావులపల్లి గ్రామాలలో దాడులు నిర్వహించగా ఈ దాడులలో దేవుని గుట్ట తండా గ్రామంలోని లాలమ్మ ఇంట్లో నాటు సారా తయారికి నిల్వచేసిన 100 లీటర్ల బెల్లం పానకాన్ని గుర్తించగా దానిని ధ్వంసం చేసినట్లు తెలిపారు. అంతే కాకుండా రావులపల్లి గ్రామంలో చింతకుంట్ల ఏకాంత అనే మహిళ వద్ద ఉన్న ఐదు లీటర్ల సారాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సై కృష్ణమూర్తి, సివిల్ ఎస్ఐ ఏడుకొండలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలి**
**గాదె గిరిధర్ రావు**
**టియుడబ్ల్యూజె, ఐజెయు దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు**



కొండ మల్లేపల్లి మార్చి 23 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం టియు డబ్ల్యూజె, ఐజెయు దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు గాదె గిరిధర్ రావు ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరిస్తూ, మీడియా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వర్కింగ్ జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొన్నటువంటి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా జర్నలిస్టులు సమస్యలపై వెజ్ బోర్డ్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మీడియా కమిషన్ రాజ్యాంగ భద్రత కల్పించాలని, భారత ప్రజాస్వామ్యానికి నాలుగవ స్తంభంగా పరిగణిస్తున్న జర్నలిస్టులకు స్వేచ్ఛను కల్పించి, జర్నలిస్టుల భద్రత రక్షణ, మీడియా స్వేచ్ఛ కోసం కేంద్ర ప్రభుత్వం వెంటనే చట్టాన్ని తీసుకురావాలని. తెలంగాణలోని గత కొంతకాలంగా పెండింగ్ లో ఉన్నటువంటి ఇండ్లు ఇండ్ల స్థలాలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలనన్నారు. గత పాలనలో జర్నలిస్టులు అనేక ఇబ్బందులు పడ్డ పరిస్థితి గమనించి నూతన ప్రభుత్వం జర్నలిస్ట్ లకు హెల్త్ కార్డులు, ఇండ్లు త్వరగా నిర్మాణం చేసి వారి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని జర్నలిస్టులు అందరూ పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

నాంపల్లి మార్చి 23(ప్రజా జ్యోతి):మండల పరిధిలో మెళ్ళవాయి అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి సిడిపిఓ లావణ్య హాజరై మాట్లాడారు. చిరుధాన్యాలు సంపూర్ణ ఆరోగ్యం, ప్రాముఖ్యత



గురించి, తల్లులకి పోషక విలువలు, గురించి తల్లిపాల ప్రాముఖ్యత , చిరుధాన్యాలు వంటల ప్రదర్శన చేపట్టారు.పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ డాక్టర్ దత్తాత్రేయ, విజయలక్ష్మి సూపర్వైజర్, ఏఎన్ఎం రేణుక, గ్రామపంచాయతీ సెక్రటరీ సయ్యద్ బాబా, అంగన్వాడీ టీచర్స్ స్వప్న, సుగుణ, రజిత, జయమ్మ, ఆయాలు, తల్లులు, గర్భిణీలు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి కళ్యాణానికి ముస్తాబైన ఆలయం

మోతె మార్చి 23 (ప్రజాజ్యోతి): మండల కేంద్రంలో వెలిసిన శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వార్ల కళ్యాణ మహోత్సవానికి అంగరంగ వైభవంగా ముస్తాబు అయిందని దేవాలయ చైర్మన్ పగడాల వెంకట్ రెడ్డి అన్నారు.ఆదివారం ఉదయం 10 -00 గంటల శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి స్వామివారి కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి కృపకు పాత్రులు కాగలరని కోరుకుంటున్నాము.



## గ్రామాల్లో తాగునీటి సమస్య లెకుండా చూడాలి

**ఎంపీడీవో జె వెంకటేశ్వరరావు**



పెన్ పహాడ్ మండలం మార్చి 23(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్త కుండ నీటి సమస్య లేకుండా చూడాలని పెన్ పహాడ్ ఎంపీడీవో జంజనాల వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.నీటి సమస్య ఉన్న గ్రామాలను పరిశీలించి వేసవిలో నీటి ఎద్దడి రాకుండా స్పెషల్ ఆఫీసర్లు కార్యదర్శులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పంచాయితీల లో నీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉన్నటువంటి వనరులను వినియోగించుకోవాలన్నారు. పైపు లైన్లు లీకేజీలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామాలలో స్కీం బోర్ల స్థితిగతులను తెలుసుకొని అవసరం ఉన్న చోట వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామాలలో పశువులకు త్రాగు నీటికొరకు ఏర్పాటు చేసిన నీటి తొట్లను వినియోగంలోకి తీసుకురావాలని అన్నారు. భూగర్భ జలాలు అడుగంటటం వలన గ్రామాలలో నీటి కొరత ఉన్నదని ప్రజలు తగు జాగ్రత్తగా నీటిని వాడుకోవాలని నీటిని వృధా చేయవద్దని ఆయన ప్రజల కు సూచించారు. పూర్తిగా నీటి ఎద్దడి ఉన్న గ్రామాలలో గ్రామపంచాయతీ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లపై కేసు నమోదు



అనంతగిరి మార్చి 23 (ప్రజా జ్యోతి): పాలేరు వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక ను తరలిస్తున్న ట్రాక్టర్ల లపై కేసు నమోదు చేసినట్లు శనివారం పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం ..మండల పరిధిలోని గోండ్రియాల గ్రామ శివారులో పాలేరు వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా ఎపి–39టీసి–6682, ఎపి–39టీవై–8832 ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తెలిపారు.విశ్వసనీయ సమాచారంతో ఇసుక ట్రాక్టర్ల ను స్వాధీనం చేసుకొని ట్రాక్టర్ డ్రైవర్ ఓనరులైన జక్కి దత్తం,నూకపోగు అప్పారావులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ నవీన్ తెలిపారు. పాలేరు వాగుపై ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

# ప్రకృతి వ్యవసాయం వల్ల ఖర్చు తగ్గి, నేల ఆరోగ్యం పెరుగుతుంది

**కేవీకే సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ డి.నరేష్**




గరిడేపల్లి మార్చి 23(ప్రజా జ్యోతి): ప్రకృతి వ్యవసాయం వల్ల ఖర్చు తగ్గి,నేల ఆరోగ్యం పెరుగుతుందని కేవీకే సీనియర్ సైంటిస్ట్ %డ% అండ్ హెడ్ డి.నరేష్ అన్నారు.శనివారం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో నేషనల్ ఫర్టిలైజర్ లిమిటెడ్ స్టేట్ మేనేజర్ సురేష్ కుమార్,ఉజ్జనియ వారి ఆర్థిక సహకారంతో నేల ఆరోగ్య పరిరక్షణ మరియు సమగ్ర పోషక యాజమాన్యం పై ఒక రోజు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సురేష్ కుమార్, ఉజ్జయిని మాట్లాడుతూ సమగ్ర పోషక యజమన్యం ద్వారా పోషకాల లభ్యత పెరిగి,సహజ సేంద్రీయ వ్యవసాయం ద్వారా భూసారం అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ జీవ ఉత్పత్తులు తక్కువ ఖర్చుతో రసాయనిక ఎరువు మందులకు సమానంగా పనిచేస్తాయని తెలియజేశారు. డి.నరేష్ మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు ఎరువులు మరియు క్రిమిసంహారక మందులు అధిక మోతాదులో వాడటం వలన ఖర్చు పెరిగి ఆదాయం తగ్గిపోతున్నదని, కావున రైతులు సేంద్రియ మరియు ప్రకృతి వ్యవసాయం చేయడం వలన ఖర్చు తగ్గి,నేల ఆరోగ్యం పెరుగుతుందన్నారు. సేంద్రియ వ్యవసాయంతో పండించే పంటకు అధిక ధర కూడా వస్తుందన్నారు.కెవికెలో సేంద్రీయ వ్యవసాయంపై చేస్తున్న వివిధ శిక్షణ కార్యక్రమాల గురించి తెలియజేశారు.ఎ.కిరణ్ మృతిక శాస్త్రవేత్త మాట్లాడుతూ పంట వేసే ముందు మట్టి నమూనాను పరీక్ష చేస్తే తరువాత వేసే పంటకు అవసరమైనంత మోతాదులోనే ఎరువులు వాడుకోవచ్చున్నారు.అదేవిధంగా సహజ వ్యవసాయం లో పాటించవలసిన పద్ధతులు, సేంద్రీయ జీవన ఎరువుల వాడకంతో లాభాల గురించి వివరించి,సమగ్ర సస్యరక్షణ విధానాలు పాటించాలని తెలిపారు.తర్వాత రైతులకు 500 %ఎత్రీ% పాస్ఫో బ్యాక్టీరియా ద్రవరూప జీవన ఎరువును,2 కేజిల సూక్ష్మ పోషకాల మిశ్రమం రైతులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మృత్యుంజయ దాస్, సూర్యాపేట డిస్టిక్ ఇంచార్జ్, కే.వి.కే– శాస్త్రవేత్తలు డి.నరేష్, ఏ.కిరణ్, సి.హెచ్.నరేష్,డి.ఆదర్శ్, టి.మాధురి,ఎన్.సుగంధి మరియు వివిధ గ్రామాలకు చెందిన 85 మంది రైతులు పాల్గొన్నారు.



# చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి ఆర్ఎస్ఎస్ కుట్రలను తిప్పి కొట్టాలి

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు**
**భూక్యా పాండు నాయక్**



మఠంపల్లి మార్చి 23 ప్రజా జ్యోతి: మఠంపల్లి మండల కేంద్రంలో స్థానిక సిపిఎం కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో మండల సిపిఎం కార్యదర్శి మాలోతు బాలు నాయక్ తో మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన రాష్ట్రంలో రజాకార్ సినిమా విడుదల అయింది.ఈ సినిమాలో వీర తెలంగాణ విప్లవ సాయుధ రైతాంగ పోరాటం జరిగిన వాస్తవికతను పూర్తిగా వక్రీకరించి ప్రస్తుత సమాజానికి తప్పుడు సమాచారాన్ని అవాస్తవాలను జోడించి పోరాట యోధులను మరియు అన్ని కులాల అమరులను కించపరిచే విధంగా మరియు మతాల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించిన ఈ సినిమాను తక్షణమే నిలిపివేయాలని సెన్సార్ బోర్డు ఈ సినిమాను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 70 సంవత్సరాల క్రితం హైదరాబాద్ నిజాం రాజ్యంలో రజాకార్లు జమీందారుల దేశముఖ్లు దౌర్జన్యాలకు వట్టి చాకిరికి వ్యతిరేకంగా భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టులు నాయకత్వంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వీర తెలంగాణ విప్లవ సాయువిత రైతాంగ పోరాటాన్ని జరిగింది.ఈ పోరాటం విజయవంతంగా పేద ప్రజలకు 10 లక్షల ఎకరాల భూమి పేద ప్రజలకు పంచడం జరిగింది.3 వేల గ్రామాలకు గ్రామ రాజ్యంగా ఏర్పాటు చేసి స్త్రీ పురుషులకు సమాన హక్కులు కనీస వేతనాలు కుల వివక్షతను సాధించారు.ఇట్టి మహోత్తరమైన పోరాటంలో కుల మతాలకు హిందూ ముస్లిం అని తేడా లేకుండా దొరల గడిల మీద యుద్ధం ప్రకటించారు.ఈ పోరాటంలో సుమారు 5000 మంది ప్రాణ త్యాగం చేశారు.ఇంతటి వాస్తవాలను మరుగున వేసి భూ పోరాటంలో చాకలి ఐలమ్మ నువ్వు మాత్రమే ఒక ఘటన చూపించి మొత్తం ప్రపంచ ప్రఖ్యాతి గా ఇచ్చిన పోరాట స్వభావాన్ని పూర్తిగా వక్రీకరించారు.ఈ సినిమా బిజెపి రానున్న పార్లమెంటు ఎన్నికల్లో రాజకీయాలు లబ్ధి పొందే విధంగా సినిమా తీశారు హిందూ ముస్లింల మధ్య పోరాటంగా చిత్రీకరించి ప్రస్తుత తరాలకు తప్పుడు సంకేతాలు ఇస్తున్నారు అని చెప్పారు.

# ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు



మఠంపల్లి మార్చి 23 ప్రజా జ్యోతి: మఠంపల్లి మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో భగత్ సింగ్ 96వ వర్ధంతి వేడుక యర్రమళ్ళ హుస్సేన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. మాల మాదిగ కూడలిలో ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఈ సందర్భంగా యర్రమల హుస్సేన్ మాట్లాడుతూ 23 ఏళ్లకే దేశం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయుడు భగత్ సింగ్ ఈ పేరు వింటే చాలు భారతీయుల రక్తం గర్వంతో ఉప్పొంగుతుందని ఆయన ఆలోచనలు, ఆశయాలు, ఆవేశం ఎంతోమంది యువతకు స్ఫూర్తిదాయకం. గొప్ప విప్లవకారుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా చరిత్రలో నిలిచిపోయే ధీరుడు భగత్ సింగ్ సెప్టెంబర్ 28వ తేదీన జన్మించిన ఆయన దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్‌పై తిరుగుబాటు చేసి 23 ఏళ్ల వయసులోనే ఉరి కొయ్యను ముద్దాడారు. 1931, మార్చి 23న రాత్రి 7.30 గంటలకి భగత్ సింగ్‌తోపాటు విప్లవకారులు సుఖ్ దేవ్, రాజ్ గురులను హుస్సైన్‌వాలా జైల్లో బ్రిటీష్ పాలకులు ఉరి తీశారు. ఉరి కంబం ఎదురుగా కనిపిస్తున్నా వారు అధైర్య పడలేదు. చిరునవ్వుతోనే ప్రాణం పోయినా మనసులో దేశంపై ప్రేమ చావదని మట్టిలో కలిసినా నా శరీరం నుండి ఈ దేశం పరిమళ వాసనే వస్తుందని అంటూ మృత్యువును కౌగిలించుకుని దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేశారు.అందుకే భగత్ సింగ్ వర్ధంతిని షహీద్ దివాస్ గా భగత్ సింగ్, సుఖ్ దేవ్,రాజ్‌గురుల ప్రాణ త్యాగాలను గుర్తు చేసుకుంటున్నమని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో యర్రమల పెదకాసి పి ఎస్ సి ఎస్ మాజీ చైర్మన్ దైదరాయలు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తపల్లి శౌరి యర్రమల శ్రీను యర్రమల నాగేష్ ఏసు మల్ల పెద్ద నరసయ్య కాటిపల్లి మల్లేష్ మామిడి కనకరత్నం పేరం దత్తం పీఈటి మాస్టర్ మామిడి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ బార్ అసోసియేషన్‌కు ఈ నెల 28న ఎన్నిక

**అధ్యక్ష,కార్యదర్శుల ఎన్నిక మినహా మిగిలిన పదవులు ఏకగ్రీవం**

మిర్యాలగూడ, మార్చి23,( ప్రజా జ్యోతి ):మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఎన్నికలు ఈనెల 28న జరగనున్నట్లు ఎన్నికల అధికారులు ఏచూరి శ్రీనివాస్, రెడ్డిపల్లి సైదులు శనివారం తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు శనివారం సాయంత్రం 5గంటలకు ముగియడంతో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి పదవులకు తప్ప, అన్ని పదవులకు పోటీ లేకుండా ఎన్నిక జరిగిందని తెలిపారు.మిర్యాలగూడ కోర్టు సముదాయంలోని బార్ అసోసియేషన్ భవనం లో ఎన్నికల అధికారులు నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.అనంతరం ఉపాధ్యక్షుడు–1గా ఇబ్రహీం ఎండి, ఉపాధ్యక్షుడు–2గా స్వామి ప్రసాద్ పెయ్యాల,సంయుక్త కార్యదర్శి గా వెంకట్ రెడ్డి కందిమల్ల, కోశాధికారి గా వెంకటపవన్ కుమార్ మొద్దు, మహిళా కార్యవర్గ సభ్యురాలిగా జ్యోతి బానోతు, సాధారణ కార్యవర్గ సభ్యులు గా భాస్కర్ రాయవరపు, గంగా భవాని, నాగేందర్ కస్తూరి, రామకృష్ణ కాంపాటి ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు. కాగా అధ్యక్ష పదవికి రాజేష్ మహంకాళి, రామకృష్ణారెడ్డి గుర్రంలు, ప్రధాన కార్యదర్శి పదవికి రాజ్ కుమార్ అలుగుబెల్లి, శ్రీధర్ మట్టపల్లి, సంయుక్త కార్యదర్శి పదవికి సకినాల వేలాద్రి పోటీ పడుతున్నారు. అసోసియేషన్ లో సుమారు 133మంది న్యాయవాదులు సభ్యులుగా వున్నారు.ఈ నెల 28న జరిగే ఎన్నికల్లో అధ్యక్ష కార్యదర్శులు పదవులు భర్తీ కానున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టుల డిమాండ్స్ డే వేడుకలు

**జర్నలిస్టుల సమస్యలన్నింటిని వెంటనే పరిష్కరించాలి...**
**ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా పనిచేసే వారే జర్నలిస్టులు...**
**డా.చింతపల్లి శ్రీనివాస్ గౌడ్.**



దేవరకొండ,మార్చి 23 (ప్రజా జ్యోతి ) ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ ఆ సమస్యను ప్రభుత్వానికి చేరవేసే క్రమంలో నిజాన్ని నిర్భయంగా రాస్తూ ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా వార్తలను రాస్తూ అటు ప్రభుత్వంలో ఏం జరుగుతుంది అనే విషయాన్ని ప్రజలకు కండ్లకు కట్టినట్లు గా వివరించే వారే జర్నలిస్టులు అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. దేవరకొండ పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టుల డిమాండ్స్ డే వేడుకలు జరుపుకున్నారు. జర్నలిస్టులందరికీ శాలువలతో సత్కరించి జర్నలిస్టుల డిమాండ్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టుల వృత్తి అనేది సమాజంలో సామాజిక స్పృహ నిగుడవైనటువంటి సమాచారం వెలికి తీసి సమాజంలో ఉన్నటువంటి మంచి బయటికి తీసి ప్రజలందరికీ తెలియజేసే ఒక బాధ్యత. అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారిదల పని చేసే వారు జర్నలిస్టులు. అలాంటి వారికి ఉన్న కొన్ని న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు.చింతపల్లి ఆంధ్రజ్యోతి వెంకటేశ్వర్లుకు ఆత్మశాంతి చేకూరాలని మౌనం పాటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్,రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కోశాధికారి పంగునూరు లింగయ్య,బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చోల్లేటి భాస్కరాచారి, చందంపేట మాజీ జెడ్పిటిసి బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు నాగయ్య ముదిరాజ్, స్వర్ణకారుల రాష్ట్ర కార్యదర్శి కూరెళ్ళ కృష్ణ చారి, బీసీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి. అబ్దుల్ కలాం , కౌన్సిలర్ నేతాల శ్రీనివాస్ యాదవ్, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలి

**సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు**




తుంగతుర్తి మార్చి 23 (ప్రజా జ్యోతి): త్వరలో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కార్మికులంతా ఒకటై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఓడించేందుకు సన్నద్ధం కావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.గడచిన పది సంవత్సరాల కాలంలో దేశంలో బిజెపి కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరించిందని మండిపడ్డారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చి కార్మికులను యాజమాన్యాలకు కార్పొరేట్ శక్తులకు కట్టు బానిసలుగా మార్చేందుకు యత్నిస్తున్నారని అన్నారు. కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశం అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురైందని అన్నారు కేంద్ర బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ పట్ల వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు మతం పేరుతో ప్రజల మధ్య వైశామ్యాలు పెంచి ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని స్పష్టం చేశారు. బిజెపి మతోన్మాద కార్పొరేట్ విధానాలను ఎన్నికల్లో ఓడించాలని లేకుంటే

డిమాండ్ చేశారు. కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారుదేశవ్యాప్తంగా ఉన్న 20కోట్ల మంధి సంగటీత హమాలీ వర్కర్స్ మోదీ వచ్చిన తర్వాత ఉపాధి కోల్పోయారని విమర్శించారు.దేశంలో ఎగుమతి దిగుమతి చేసే హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలనీ ఏప్రిల్ మొదటి వారంలో హమాలి సంక్షేమ బోర్డు సాధన కోసం అనేక కార్యక్రమాలు

గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాల తో పాటు పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని నెమ్మాది కోరారు .ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు, శ్రామిక మహిళా కన్వీనర్ చెరుకు యాక లక్ష్మీ,వజ్జే సైధయ్య, అవిలయ్య, బాబు, సింగిల్ రావు,యాదగిరి,వెంకటేశ్వర్లు, వెంకన్న, జానికి, రాములు తదితరులు పాల్గోన్నారు.



# కేసీఆర్‌కు బిగ్ షాక్ మరో మాజీ ఎమ్మెల్సీ రాజీనామా..

నిడమానూరు,మార్చి 23 (ప్రజాజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల వేళ బీఆర్ఎస్‌లో రాజీనామాల పర్వం కొనసాగుతోంది. ఇప్పటికే పలువురు సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు,కీలక నేతలు పార్టీని వీడగా.. తాజాగా నల్లగొండ జిల్లాకు చెందిన కీలక నేత గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ తేరా చిన్నపరెడ్డి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖను శనివారం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌కు ప్రంపించారు. కాగా, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ ఎంపీ స్థానం నుండి పోటీ చేయాలని తేరా చిన్నపరెడ్డి భావించారు.ఆయనకు టికెట్ సైతం కన్ఫామ్ అయినట్లు ఒక దశలో జోరుగా ప్రచారం జరిగింది. కానీ బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ నల్లగొండ ఎంపీ టికెట్‌ను మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సోదరుడు కంచర్ల కృష్ణారెడ్డికి రెడ్డికి కేటాయించారు. నల్లగొండ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా కంచర్ల కృష్ణారెడ్డి పేరును కేసీఆర్ శనివారం అధికారికంగా ప్రకటించారు. దీంతో తీవ్ర అసంతృప్తికి గురైన చిన్నపరెడ్డి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు.

# ట్రాక్టర్ మోటర్ సైకిల్ ఢీ



పెద్దవూర మార్చు 23 (ప్రజా జ్యోతి)నాగార్జున సాగర్ హిల్ కాలనీ కి చెందిన పల్లవల కార్తీక్ తండ్రి ఏడుకొండలు, వయస్సు : 18 సంలు. మరియు తన స్నేహితుడు అయినా నూకం అఖిల్ అను వారు ఇద్దరు కలిసి సాయంత్రం పూట నాగార్జున సాగర్ నుండి తమ బజాజ్ ప్లాటినా బండి పై బయలుదేరి పెద్దవూర కు వస్తుండగా, సుమారు రాత్రి 08.30 గంటల సమయంలో వారు పెద్దవూర మండలంలోని నాయనవాని కుంట స్టేజి వద్దకు వచ్చేసరికి అదే సమయంలో పెద్దవూర వైపు నుండి నాయనవని కుంట గ్రామం వైపు వెళ్తున్న ట్రాక్టర్ నెంబర్ %ూ-05-జుూ%-6634 గల దాన్ని నడుపుతున్న కూనరెడ్డి నరేందర్ రెడ్డి అను అతను ట్రాక్టర్ నిర్లక్ష్యం గా మలుపు తిప్పి కార్తీక్ మరియు అఖిల్ వారి మోటార్ సైకిల్ ను ఢీ కొట్టడం జరిగింది.. అట్టి ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర రక్త గాయాలు





అయి అఖిల్ అక్కడికక్కడే చనిపోయారు.

కార్తీక్ ను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తీసుకెళ్లగా అక్కడ వెల్నెస్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మధ్యరాత్రి చనిపోవడం జరిగింది. మృతులు ఇద్దరు నాగార్జున సాగర్ లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో ఇంటర్ మొదటి సంవత్సర%శీ% పూర్తి చేసినారు.కార్తీక్ తండ్రి ఏడుకొండలు ఫిర్యాదు మేరకు పి. వీరబాబు, సబ్ ఇన్స్పెక్టర్ పెద్దవూర కేసు నమోదు చేసి సాగర్ ప్రభుత్వ ఆసుపత్రి నందు పోస్టుమార్టం నిర్వహించడంజరిగింది.